RNI NO.APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana
గురువారం । 9 । జూలై । 2026

# ప్రముఖ పారిశ్రామికవేత్త ఓం ప్రకాశ్ జలాన్ మృతిపై గవర్నర్ సంతాపం

హైదరాబాద్:జూలై 08 (తెలంగాణ వాణి)



గోరఖ్‌పూ ర్‌కు చెందిన ప్రముఖ పారిశ్రా మికవేత్త ఓం ప్రకాశ్ జలాన్ మరణం పట్ల తెలంగాణ గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లా సంతాపం వ్యక్తం చేశారు.మంగళవారం అస్వస్థతకు గురైన ఓంప్రకాష్ జలాన్ ను అత్యవసర చికిత్స నిమిత్తం గురుగ్రామ్ లోని మెదాంత ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొం దుతూ బుధవారం ఉదయం ఆయన మరణించారు. గోరఖ్ పూర్‌లో మొట్టమొదటి రీబార్ ఫ్యాక్టరీగా పరిగణించబడే జలన్ కన్‌కాస్ట్ అనే రీబార్ తయారీ కర్మాగారాన్ని ఆయన నడిపేవారు. ఆయన రియల్ ఎస్టేట్ వ్యాపారంలో కూడా పాలుపంచుకున్నారు మరియు సామాజిక సేవకు గణనీయమైన కృషి చేశారు.ఓం ప్రకాశ్ జలాన్ కుటుంబ సభ్యులకు గవర్నర్ తన ప్రగాఢ సాను భూతిని తెలిపారు.దివంగత ఓం ప్రకాశ్ జలాన్‌ఆత్మకు శాశ్వత శాంతి చేకూరాలని,ఈ తీరని లోటును భరించే మనోధైర్యా న్ని వారి కుటుంబ సభ్యులకు ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు.

## కేశవపట్నంలో యాంటీ డ్రగ్స్ తనిఖీలు



శంకరపట్నం:జూలై 08 (తెలంగాణ వాణి విలేఖరి)

కరీంనగర్ సిపి గౌస్ ఆలం ఆదేశాల మేరకు శంకరపట్నం మండల కేంద్రం కేశవపట్నం లోని కిరాణా దుకాణాలు,టీ స్టాల్స్,కేఫ్ లలో పోలీసులు యాంటీ డ్రగ్స్ డాగ్ స్క్వాడ్ తో ఏఎస్ఐ సంపత్ తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భం గా ఏఎస్ఐ మాట్లాడుతూ ప్రభుత్వ నిషేధిత మత్తు పదార్థాల పై ఉక్కు పాదం మోపే చర్యల్లో భాగంగా బుధవారం మండల కేంద్రం లోని పలు షాపులు కిరాణా లు,టీ స్టాళ్లు,ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు,పాన్ షాపుల్లో తనిఖీలు నిర్వహించామని తెలిపారు.మత్తు పదార్థాలు విక్రయించిన,నిలువ ఉంచిన, రవాణా సాగించిన కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించా రు.అదేవిధంగా మండల ప్రజలు తమ దృష్టికి వచ్చిన మత్తు పదార్థాల విక్రయా లు,నిలువలు,రవాణాపై సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడ తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సంపత్ తో పాటు కానిస్టేబు ళ్లు శ్రీధర్ రెడ్డి,వంశి,యాంటీ డ్రగ్స్ డాగ్ స్క్వాడ్ సిబ్బంది పాల్గొన్నారు.

## విసిని అభినందించిన యూనివర్సిటీ ఉద్యోగులు



కరీంనగర్ టౌన్:జులై 08 (తెలంగాణ వాణి)

తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో జర్మనీ విద్యా పర్యటనను విజయ వంతంగా పూర్తి చేసుకొని జర్మనీలోని ప్రముఖ విద్యా సంస్థలతో కీలకమైన అంతర్జా తీయ అవగాహన ఒప్పందా లు కుదుర్చుకొని స్వదేశానికి తిరిగి వచ్చిన శాతవాహన విశ్వవిద్యాలయ ఉపలపతి ఆచార్య యు.ఉమేష్ కుమార్ ని శాతవాహన యూనివర్సిటీ నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ బుధవారం ఆచార్య యు.ఉమేష్ కుమార్ పుష్పగుచ్చంతోపాటు శాలు వాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. విసీ కార్యాలయంలో అసిస్టెం ట్ రిజిస్టర్ వై.కిషోర్ సూప రింటెండెంట్స్ టి.రాజేశ్వరి, ఆర్.భీమయ్య,టైపిస్ట సిహెచ్.నర్సయ్య జూనియర్ అసిస్టెంట్స్ జి.రమేష్, కే.శ్రీకాంత్,ఆర్.సాయి, ఎస్.సంతోష్,ఏ.యోజన అటెండర్స్ లచ్చయ్య,పసి యుద్దీన్ డ్రైవర్ నురుద్దీన్ పాల్గొని అభినందించారు.

## ఘనంగా వైఎస్సార్ 77వ జయంతి వేడుకలు

### భారీ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్



తల్లాడ, జూలై 8 (తెలంగాణ వాణి):

దివంగత మాజీ ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలు తల్లాడ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గొడుగునూరి లక్ష్మిరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం భారీ ర్యాలీలో పాల్గొని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వైఎస్సార్ రైతులు, పేదలు, విద్యార్థులు, మహిళల సంక్షేమం కోసం ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్, ఫీజు రీయింబర్స్‌మెంట్, 108 అంబులెన్స్, జలయజ్ఞం వంటి అనేక ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే నారాయణపురం గ్రామంలో గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులను అభినందించారు. అలాగే నూతనకల్ గ్రామంలో పలు కుటుంబాలను పరామర్శించారు.కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, మండల ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, వైఎస్సార్ అభిమానులుభారీసంఖ్యలో పాల్గొన్నారు.



# వెలిచాలలో పోలీస్ -మీ కోసంకార్యక్రమం

### 40 సీసీటీవీ కెమెరాలను ప్రారంభించిన కరీంనగర్ సిపి గౌస్ ఆలం
### సైబర్ నేరాలు, డ్రగ్స్,రోడ్డు ప్రమాదాలపై అవగాహనప్రజలు అప్రమత్తంగా ఉండాలి
### శాంతిభద్రతల పరిరక్షణలో సీసీటీవీ కెమెరాల పాత్ర కీలకం
### కమిషనరేట్ పరిధిలో మరో 700 కెమెరాల ఏర్పాటు లక్ష్యం సీపీ గౌస్ ఆలం



కరీంనగర్/రామడుగు, జూలై 08 (తెలంగాణ వాణి)

కరీంనగర్ పోలీస్ కమిషన రేట్ పరిధిలోని వెలిచాల గ్రామం, రామడుగు మండ లంలో బుధవారం పోలీస్ మీ కోసం అవ గాహన కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ సంద ర్భంగా గ్రామంలో కొత్తగా ఏర్పాటు చేసిన 40 సీసీటీవీ కెమెరాలను పోలీసు ఉన్నతా ధికారులు రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు.ఈ సదస్సుకు గ్రామ ప్రజలు,యు వకులు,మహిళలు దాదాపు 500 మందికి పైగా భారీ సంఖ్యలో హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడిన పోలీస్ కమీషనర్, శాంతిభద్రతల పరిరక్షణలో మరియు నేరాల నియంత్రణలో సాంకే తిక పరిజ్ఞానం,ముఖ్యంగా సీసీటీవీ కెమెరాల ప్రాధాన్య తను వివరించారు.వాటిలో ముఖ్యంశాలు: సాంకేతికతతో నిఘా – సీసీటీవీల ఏర్పాటు వెలిచాల గ్రామంలో పాత కెమెరాల స్థానంలో నలభై అధునాతన సాంకేతికతతో కూడిన కొత్త సీసీటీవీ కెమెరాలను అమ ర్చడం జరిగిందని తెలిపారు. ప్రతి గ్రామం ,పట్టణం, మరి యు కరీంనగర్ కమిషనరేట్ పరిధి లోని ప్రతి మూల సీసీటీవీ నిఘా నీడలోకి తీసుకురావడమే పోలీసుల ముఖ్య ఉద్దేశమని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో కమిషనరేట్ పరిధిలో లోపాల ను అధిగమిస్తూ మరో 700 కొత్త కెమెరాలను అమర్చ డమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు ప్రకటించారు.సైబర్ నేరాలు,గేమ్స్ పై అవ గాహన:ప్రస్తుతం సమాజంలో పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల,వాటి వల్ల జరిగే నష్టాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.ముఖ్యం గా చిన్న పిల్లలు,యువత ఆన్‌లైన్ గేమింగ్ బారిన పడి ఆత్మ హత్యలకు పాల్పడటం లేదా డబ్బులు నష్టపోవడం వంటి ఘట నలు కరీంనగర్ జిల్లాలో కూడా వెలుగు చూస్తున్నాయని,ఈ విషయంలో తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై నిరంతరం నిఘా ఉంచాలని ప్రత్యేకంగా అవగాహన కల్పించారు.మత్తు పదార్థాల నిర్మూలన: యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాల అలవాట్లకు దూరంగా ఉండాలని,గ్రామీణ ప్రాంతాల్లో వీటి సరఫరా లేదా వాడకంపై సమాచారం ఉంటే వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 100 ద్వారా పోలీసులకు తెలియజే యాలని పిలుపునిచ్చారు.

రోడ్డు భద్రత -రహదారి నిబంధనలు:

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధ నలను పాటించాలని కోరారు. వాహనదారులు,ప్రయాణి కులు మరియు బాటసారుల భద్రత కోసం తీసుకుంటున్న చర్యలను మరియు ప్రమా దాల నివారణకు తీసుకోవా ల్సిన జాగ్రత్తలను ఈ సదస్సు ద్వారా వివరించారు.రహవీర్ పథకం ద్వారా రోడ్డు ప్రమాద బాధితులను సకాలంలో ఆసు పత్రికి చేర్చి వారి ప్రాణాలు కాపాడితే ప్రభుత్వం అందించే 25 వేల రూపాయల పథకా న్ని గురించి అవగాహన కల్పించారు.ఈ అవగాహన కార్యక్రమం, సీసీటీవీల ఏర్పాటుకు సహకరించిన,స్థానిక సర్పంచ్ వీర్ల నర్సింగ రావు,గ్రామ ప్రజాప్రతినిధులకు,అలాగే గ్రామ ప్రజలందరికీ పోలీస్ శాఖ తరపున ప్రత్యేక కృత జ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రూరల్ ఏసీపీ విజయ కుమార్, చొప్పదండి సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ కుమార్,యాంటీ నార్కోటిక్ యూనిట్ ఇన్స్పెక్టర్ రఫీక్,రామడుగు ఎస్సై రాజు మరియు స్థానిక సర్పంచ్ వీర్ల నర్సింగ రావుస్థానిక పోలీస్ సిబ్బంది, మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

కరీంనగర్:జులై 08 (తెలంగాణ వాణి)



గత 36 సంవత్సరాలుగా నరేందర్ రెడ్డి విద్యారంగానికి ఎనలేని కృషి చేస్తున్నారని వారి ద్వారానే తెలంగాణ రాష్ట్ర విధానంగానికి ప్రత్యేక గుర్తిం పు లభించిందని వారి అభి మానులు వారి జన్మదినోత్స వాన్ని పురస్కరించుకొని కరీం నగర్లోని వివిధ ప్రదేశాల్లో నిర్వహించినటువంటి వేడుకల్లో వారు పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా పలువురు మా ట్లాడుతూ సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు సాధింపచేస్తూ, భారతదేశంలోని ప్రతిసాత్మక విద్యాసంస్థల్లో స్థిరపరుస్తూ ఉత్తమమైన స్థానాలు సీత కేటాయింపుతో అత్యు త్తమ స్థానాన్ని కైవసం చేసుకోవడం వారికే సొంతమని హర్షం వ్యక్తం చేశారు.సాధారణ వ్యవసాయ కుటుంబంలో జన్మించినటువంటి నరేందర్ రెడ్డి నేడు తెలంగాణ రాష్ట్ర విద్యారంగానికి ఐకాన్‌గా మారడం వారి కష్టానికి ప్రతిఫల మని మరియు చేసే కృషికి అద్భుతమైన ఫలిత మని వారు చెప్పారు. రాజకీయాల్లో సైతం తన ముద్ర వేసుకుంటూ కా ర్యకర్తల హృదయాల్లో జరిగిన ముద్ర వేసుకుంటు న్నారని చెప్పారు సౌమ్యునైన నరేందర్ రెడ్డి ని ప్రతి ఒక్కరు ఆద ర్శంగా తీసుకోవాలి. వారు భవిష్యత్తులో అత్యుత్త మ స్థానా లను ఉండాలని ఆకాంక్షిస్తున్నామని కార్యకర్త లు కోరారు. కరీంనగర్ జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కిమ్ ఫహాద్ ఆధ్వర్యంలో తెలంగాణ చౌక వద్ద కేక్ కటింగ్,ఎన్ ఎస్ యూఐ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు ఇమ్రాన్ ఆధ్వర్యంలో కమాన్ సమీపాన అన్నదానం,జిల్లా యువజన కాంగ్రెస్ ఉపా ధ్యక్షులు మునిగంటి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో బస్టాండ్ దగ్గర అన్నదానం,ఎస్టీ సెల్ అధ్యక్షు లు శ్రావణ్ నాయక్ ఆధ్వర్యం లో చింతకుంటలో కేక్ కటింగ్, దేశ్రాజ్ పల్లి లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వ ర్యంలో పండ్ల పంపిణీ.తెలంగాణ చౌక్ లో నిర్వహించిన కా ర్యక్రమానికి కరీంనగర్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ మరియు వివిధ ప్రదేశాల్లో నిర్వహించిన వేడుకలను స్థానిక నాయ కులు పాల్గొని వేడుకలను జయప్రదం చేశారు.అదే విధంగా వీఎన్ఆర్ ఫౌండేషన్ సభ్యులు సైతం వివిధ ప్రదేశాల్లో స్వచ్ఛందంగా కార్యక్ర మాలను నిర్వహించి వారి అభిమానాన్ని చాటు కున్నారు.

## ఘనంగా వృక్షారోపణ కార్యక్రమం



కరీంనగర్:జులై 08 (తెలంగాణ వాణి)

కరీంనగ ర్‌లోని నేషనల్ స్టాటిస్టిక్స్ ఆఫీస్ ఉపప్రాంత కార్యాల యం ఆధ్వర్యంలో తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల పురుషుల డిగ్రీ కళాశాలలో గణితశాస్త్రం,గణాంకశాస్త్ర విభాగం సహకారంతో వృక్షారోపణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్ర మంలో అసిస్టెంట్ డైరెక్టర్ రాజేష్ కుమార్,సీనియర్ స్టాటిస్టికల్ ఆఫీసర్ గోవర్ధన శ్రీనివాసరావు,6వ డివిజన్ కార్పొరేటర్ మేకల వెంకటేష్ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని విద్యా ర్థులకు పిలుపునిచ్చారు.వైస్ ప్రిన్సి పల్ డాక్టర్ కె. అనూష,విభాగాధిపతి డాక్టర్ ఎం.ఉదయ్ శంకర్, అధ్యాపకులు,ఎన్ఎస్ఓ అధికారులు, బోధనేతర సిబ్బంది,విద్యా ర్థులు పాల్గొని కళాశాల ఆవరణలో మొక్కలు నాటి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సమాజంలో పిల్లలపై సెల్ హల్ చల్ ప్రభావం

### సెల్ ఫోన్ తో మంచి ఎంతో...చెడు
### అంతేపిల్లలను వేధిస్తున్న సమస్య ఫోన్ అడిక్షన్.
### క్రిసోలైట్ రెయిన్‌బో స్కూల్‌లో అవగాహన సదస్సు
### మోటివేషనల్ స్పీకర్, మిమిక్రీ ఆర్టిస్ట్ తిరునగర్ సుధాకర్



కోరుట్ల:జూలై 08 (తెలంగాణ వాణి)

సమాజంలో పిల్లలపై సెల్ హల్ చల్ ప్రభావం చూపిస్తుందని,సెల్ ఫోన్ తో మంచి ఎంతో చెడు అంతే ఉంటుందని,పిల్లలను వేధిస్తు న్న సమస్య ఫోన్ అడిక్షన్ ఒక్కటి అని ప్రముఖ మోటి వేషనల్ స్పీకర్,మిమిక్రీ ఆర్టిస్ట్ తిరునగర్ సుధాకర్ అన్నారు. కోరుట్ల మండలం మోహన్ రావు పేట క్రిసోలైట్ రెయిన్‌బో స్కూల్‌లో విద్యార్థుల భవిష్య త్తు,ఆరోగ్యంపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా ప్రముఖ మోటివేషనల్ స్పీకర్,మిమిక్రీ ఆర్టిస్ట్ తిరున గర్ సుధాకర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ బాల్యం భవితవ్యంపై ప్రభావాన్ని చూపిస్తుందని అన్నారు.ప్రస్తుత సమాజంలో పిల్లలను వేధిస్తున్న ప్రధాన సమస్యలైన ఫోన్ అడిక్షన్ (మొబైల్ అలవాటు),జంక్ ఫుడ్ వల్ల కలిగే నష్టాలపై విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు.కేవలం మాటల తో కాక అద్భుతమైన మిమిక్రీ ప్రతిభతో,వినోదాత్మకమైన పప్పెట్ షో (బొమ్మలాట) ద్వారా పిల్లలకు అర్థమ య్యేలా సందేశాన్ని అందిం చారు.విద్యార్థులు ఫోన్‌కు దూరంగా ఉంటూ,పౌష్టికాహా రం తీసుకోవడం ద్వారా ఉన్నత శిఖరాలను అధిరో హించవచ్చే ప్రముఖ మోటివే షనల్ స్పీకర్,మిమిక్రీ ఆర్టిస్ట్ తిరునగర్ సుధాకర్ వివరించారు.ఈ కార్యక్రమం లో పాఠశాల కరస్పాండెంట్ హెరాల్డ్,ప్రిన్సిపాల్ సుహా సిని,ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.పిల్లల్లో మంచి మార్పును తీసుకువచ్చే ఇలాంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు పాఠశాల యాజమాన్యాన్ని విద్యార్థులు తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు అభినందిం చారు.

## సుడా చైర్మన్‌గా బీసీలకు అవకాశం ఇవ్వాలి : దొగ్గలి శ్రీధర్

కరీంనగర్ టౌన్:జులై 08 (తెలంగాణ వాణి)



శాతవా హన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్‌గా ఈసారి బీసీలకే అవకాశం ఇ వ్వాలని బీసీ సంక్షేమ సంఘం నాయకులు దొగ్గలి శ్రీధర్ కాం గ్రెస్ పార్టీ అధిష్టా నాన్ని కోరారు. కాం గ్రెస్ పార్టీ బీసీల పక్ష పాతి అని బీసీ రిజర్వే షన్లకు కట్టు బడి ఉం టామని అని చెప్పిన ప్రభుత్వం కరీంనగర్ కు ప్రతిష్టాత్మ అయిన సుడా చైర్మన్‌గా బీసీ లకు అవకాశం ఇవ్వా లని బీసీ సంఘాల పక్షాన కోరుతున్నామని కరీంనగర్ అసెంబ్లీ నియోజక వర్గ ఇన్చార్జిగా బీసీలకు అవకాశం ఇవ్వాలని బీసీ సంఘాల పక్షాన డిమాండ్ చేసిన అధిష్టానం అగ్రవర్ణాల వారికే కేటాయించింది.52 శాతం ఉన్న బీసీలకు కరీంన గర్ లోని అన్ని రాజకీయ పార్టీలు గత ఎన్నికలలో టికెట్లు కేటాయించగా ఇక్కడి నుండి బీసీఏ ఎమ్మెల్యేగా విజయం సాధించారు. నాలుగు పర్యా యాలుగా ఎమ్మెల్యేగా బీసీ గెలుపొందారు బీసీలలో రాజకీయ చైతన్యం కరీంనగర్ నియోజ కవర్గంలో బాగా ఉందని సుడా చైర్మన్ గా బీసీ నే నియమించాలని బీసీ సంఘాల పక్షాన శ్రీధర్ కోరారు.

# తెలంగాణలోని ఎన్ఆర్ఐ కుటుంబాలను పరిరక్షించాలి

### విదేశాల్లో మరణించిన కార్మికుల కుటుంబానికి న్యాయం అందించాలి
### రాష్ట్ర వ్యాప్త ఎన్ఆర్ఐ అవగాహన చేపట్టాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి
### ఎన్ఆర్ఐ సెల్ టీపీసీసీ కన్వీనర్ షేక్ చాంద్ పాషా



హైదరాబాద్, జూలై 8 (గంగుల రాంగోపాల్ సీనియర్ జర్నలిస్టు తెలంగాణ వాణి)

తెలంగాణ కు చెందిన విదేశీ కార్మికులు, వారి కుటుంబాల హక్కులు, సంక్షేమ పరిరక్షించే దిశగా చర్య చేపట్టాలని తెలం గాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవం త్ రెడ్డికి ఎన్ఆర్ఐ సెల్ టీపీసీసీ కన్వీనర్ షేక్ చాంద్ పాషా వినతి చేశారు.ఈ మేరకు బుధవారం హైదరా బాద్ లో విలేకరులతో షేక్ చాంద్ పాషా మాట్లాడుతూ విదేశాల్లో మరణించిన ఎన్ఆర్ఐ కార్మికుల కేసుల్లో విదేశీ న్యాయపరమైన ప్రక్రియలను కొనసాగించ డానికి అవసరమైన జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ (జీపీఏ), ఇతర పత్రాలను ధృవీకరించే అధికారాన్ని జిల్లా కలెక్టర్లకు కల్పించేలా రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఉత్తర్వులు లేదా అధికారిక అనుమతిని జారీ చేయాలని సీఎంను కోరారు. విదేశాల్లో ఉపాధి పొందిన తెలంగాణ రాష్ట్ర కార్మిక కుటుంబాలు ఎదుర్కొంటున్న సమ స్యలను ప్రస్తావిస్తూ, పరిహారం, బీమా, విదేశీ కార్మిక చట్టాలు, భారత రాయబార కార్యాలయాల సహాయం, న్యాయపరమైన పరిష్కారాలు,పెండింగ్ బకాయిల వసూలు వంటి అంశాలపై సరైన అవగాహన లేకపోవడం వల్ల అనేక కుటుంబాల హక్కు లను కోల్పోతున్నాయని ఆయన వెల్లడించారు.ప్రతి వారం తెలంగాణలోని వివిధ జిల్లాల నుండి ప్రమాదాలు, మరణాలు, జీతాల వివాదాలు,పరిహారం సమస్యలు, బీమా క్లెయిమ్‌లు ,పెండింగ్ బకాయిల సమస్యలతో బాధపడుతున్న ఎన్నో కుటుంబాలు నా వద్దకు వస్తుంటాయి.వారిలో చాలా మందికి తమ హక్కులు ఏమిటో, సహాయం కోసం ఎక్కడికి వెళ్లాలో కూడా తెలియదని షేక్ చాంద్ పాషా తెలిపారు. తెలంగాణ లోని వివిధ జిల్లాల నుండి ఇలాంటి కేసులు తరచుగా వస్తున్నాయి.నా వంతు సహాయం చేయడానికి నేను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్న ప్పటికీ,ప్రతి గ్రామానికి,ప్రతి పట్టణానికి వ్యక్తి గతంగా వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించ డం ఒక వ్యక్తికి సాధ్యం కాదు,అని షేక్ చాంద్ పాషా అన్నారు.ఈ నేపథ్యంలో జిల్లా,మండల స్థాయిలో అవగాహన శిబిరాలను నిర్వహిస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఎన్ఆర్ఐ అవగాహన కార్యక్రమాన్ని ప్రారం భించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమాల ద్వారా విదేశాలకు వెళ్లే కార్మికులు వారి కుటుంబా లకు కింది అంశాలపై అవగాహన కల్పించాలని సూచించారు.ఈ ప్రతి పాదనను ఎన్ఆర్ఐ వర్గాలు,సామాజిక సంస్థలు,ప్రజా ప్రతి నిధులు స్వాగతిస్తున్నట్లు తెలుస్తోంది. ఇలాంటి చర్యలు తెలం గాణ రాష్ట్రంలో వేలాది వలస కుటుంబాలకు దీర్ఘకాలిక ఉప శమనాన్ని కల్పించడంతో పాటు విదేశాల్లో పనిచేస్తున్న తెలం గాణ కార్మిక బలమైన భరోసాను అందిస్తాయని ఎన్ఆర్ఐ సెల్ టీపీసీసీ కన్వీనర్ షేక్ చాంద్ పాషా పేర్కొన్నారు.

RNI NO APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana
గురువారం । 9 । జూలై । 2026

# గ్రామ పంచాయతీల అభివృద్ధికి జీపీ-ఎస్‌ఏపీ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

## సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు తప్పనిసరిగా హాజరుకావాలి

## కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు



**ములుగు, జూలై 8 (తెలంగాణ వాణి):** గ్రామ పంచాయతీల సమగ్ర అభివృద్ధి, గ్రామీణ పాలనను మరింత బలోపేతం చేసే లక్ష్యంతో నిర్వహిస్తున్న జీపీ-ఎస్‌ఏపీ (గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక) శిక్షణ కార్యక్రమాన్ని సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు కోరారు. గురువారం ఉదయం 10 గంటలకు ములుగులోని లీలా గార్డెన్స్‌లో జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా-శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని వెల్లడించారు. జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు తప్పనిసరిగా హాజరుకావాలని సూచించిన కలెక్టర్, గ్రామాభివృద్ధి ప్రణాళికలు, అమలు విధానాలు, పరిపాలనా అంశాలపై సమగ్ర అవగాహన కల్పించడమే ఈ శిక్షణ ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. గ్రామ పంచాయతీల పనితీరును మెరుగుపరచడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలులో వాటి పాత్రను మరింత బలోపేతం చేయడంలో ఈ శిక్షణ దోహదపడుతుందని పేర్కొన్నారు.

# భూ సేకరణ పనులు వేగవంతం చేయాలి

## రెవెన్యూ, ఇరిగేషన్ సహా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి

## ఆర్ అండ్ ఆర్ (రీహాబిలిటేషన్ అండ్ రీసెటిల్‌మెంట్) భూ సేకరణ కమిషనర్ కే.శివకుమార్ నాయుడు

## భూసేకరణ పనుల ప్రగతిపై రెవెన్యూ ఇరిగేషన్ అధికారులతో సమీక్ష




**కరీంనగర్:జులై 08 (తెలంగాణ వాణి ప్రతినిధి)** జిల్లాలో వివిధ సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూ సేకరణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆర్ అండ్ ఆర్ (రీహాబిలిటే షన్ అండ్ రీసెటిల్‌మెంట్) భూ సేకరణ కమిషనర్ కే. శివకుమార్ నాయుడు అధికారులను ఆదేశించారు. బుధవారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలో చేపట్టిన వివిధ ప్రాజెక్టులకు సంబంధించిన భూ సేకరణ పనుల పురోగ తిపై రెవెన్యూ,ఇరిగేషన్,భూ సేకరణ విభాగం,సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారుల తో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డితో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. సమీక్షలో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు, మిడ్ మానేరు, గౌరవెల్లి రిజర్వాయర్ కాలువలు, కాకతీయ కాలువ, కాళేశ్వరం ప్రాజెక్టు,కొత్తపల్లి మనోహరాబాద్ రైల్వే లైన్, మానేరు రివర్‌ఫ్రంట్ తదితర ప్రాజెక్టులకు సంబంధించిన భూ సేకరణ పనుల పురోగతి పై కమిషనర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు ఎంత మేర భూ సేకరణ పూర్తయింది. ఎంత పెండింగ్ లో ఉంది. వివిధ అంశాలపై అధికారులతో సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభు త్వం సాగునీటి ప్రాజెక్టులకు అత్యంత ప్రాధాన్యం ఇస్తోంద ని పేర్కొన్నారు. రెవెన్యూ, ఇరిగేషన్‌తో పాటు అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. అవార్డుల జారీ,పరిహారం చెల్లింపులు, పునరావాసం (ఆర్ అండ్ ఆర్) వంటి అంశాలను ఎలాంటి ఆలస్యం లేకుండా పూర్తి చేయాలని ఆదేశించారు. భూములు, ఇళ్లు కోల్పోతున్న నిర్వాసిత రైతులు,ప్రజలకు నిబంధనల ప్రకారం తక్షణమే పరిహారం అందించడంతో పాటు పునరావాస చర్యలను వేగవంతం చేయాలని తెలిపారు. భూ సేకరణలో ఎదురవుతున్న సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎక్కడా జాప్యం జరగకుండా ప్రత్యేక దృష్టి సారించాలని, పెండింగ్‌లో ఉన్న అంశాలను త్వరగా పరిష్కరించి భూ సేకరణ పనులను మరింత వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ జిల్లాలో వివిధ ప్రాజెక్టులకు సంబంధించిన భూ సేకరణ పనులను వేగవంతం చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టామని తెలిపారు. ఎలాంటి జాప్యం జరగకుండా పకడ్బందీ కార్యా చరణతో ముందుకు సాగుతు న్నామని పేర్కొన్నారు. అన్ని శాఖల సమన్వయంతో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల ను సాధించి,సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూ సేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డి,డీఆర్ఓ భూ సేకరణ విభాగం ఇన్‌చార్జి ఎస్.డి.సి. స్వామి,ఆర్డీవోలు షర్మిల, జలకుమారి,సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ కిషన్ రావు,రెవెన్యూ,ఇరిగేషన్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు

## విగ్రహానికి నివాళులర్పించి వైఎస్ఆర్ సేవలను స్మరించిన కాంగ్రెస్ నేతలు



**టేకులపల్లి, జూలై 8 (తెలంగాణ వాణి):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత మహానేత డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను టేకులపల్లి మండలంలోని బోడు ఎక్స్‌రోడ్డు వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. టేకులపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లక్కినేని శ్యామ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి ఆయన ప్రజాసేవా స్ఫూర్తిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రైతులు, పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం వైఎస్సార్ అమలు చేసిన పథకాలు చిరస్మరణీయమని కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు కోరం సురేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కాలే ప్రసాద్, మండల నాయకులు, కార్యకర్తలు, వైఎస్సార్ అభిమానులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆకాంక్షలను ప్రతిబింబించాల్సిన బాధ్యత మీడియాపై ఉంది

## సోషల్ మీడియా హద్దులు దాటితే సమాజానికి ప్రమాదం

## ప్రెస్ అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి






**భద్రాచలం, జూలై 8 (తెలంగాణ వాణి):** ప్రజల ఆకాంక్షలు, మనోభావాలను ప్రతిబింబించే బాధ్యత మీడియాపై ఉందని తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. చట్టపరమైన నియంత్రణ లేకుండా సోషల్ మీడియా హద్దులు దాటితే సమాజానికి ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని హెచ్చరించారు. భద్రాచలంలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సమాజంపై సోషల్ మీడియా ప్రభావం అంశంపై నిర్వహించిన సదస్సులో ఆయన ముఖ్య వక్తగా పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాం నారాయణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, డిజిటల్ యుగంలో సమాచార ప్రసారం వేగంగా జరుగుతున్నప్పటికీ, బాధ్యతాయుతమైన జర్నలిజం మరింత అవసరమైందన్నారు. సోషల్ మీడియాకు సమర్థవంతమైన నియంత్రణ లేకపోవడంతో తప్పుడు సమాచారం, వ్యక్తిగత దూషణలు, అసత్య ప్రచారానికి అవకాశం పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని, వాస్తవాలు, ప్రజా సమస్యలకు ప్రాధాన్యం ఇస్తేనే విశ్వసనీయత పెరుగుతుందని అన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమాజ ప్రయోజనాల కోసం వినియోగించాలే తప్ప దుర్వినియోగం చేయకూడదని సూచించారు. ఈ సదస్సులో ఐజెయు జాతీయ సెక్రెటరీ జెనరల్ సోమసుందర్, ఎమ్మెల్యేలు డాక్టర్ తెల్లం వెంకటరావు, పాయం వెంకటేశ్వర్లు, పట్టణ ప్రముఖులు పాకాల దుర్గా ప్రసాద్, ఐజెయు నేషనల్ కౌన్సిల్ సభ్యులు బివి రమణా రెడ్డి, టియుడబ్ల్యూజే ( జె యు) రాష్ట్ర కమిటీ సభ్యులు వేణు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు జె వి రత్నం, కార్యదర్శి జునుమాల రమేష్, కోశాధికారి చీమకుర్తి శ్రీనివాసరావు, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఆర్ నవీన్, కార్యదర్శి నాగచంద్ర తో పాటు పలువురు జర్నలిస్ట్ నాయకులు, జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ప్రజా సంక్షేమానికి చిరునామా మహానేత వైఎస్సార్



**ఏటూరునాగారం, జూలై 8 (తెలంగాణ వాణి):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి సందర్భంగా ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, వైఎస్సార్ ముఖ్యమంత్రిగా రైతులకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, 108 అంబులెన్స్ సేవలు, జలయజ్ఞం, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఇందిరమ్మ గృహాలు వంటి అనేక ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు పాదయాత్ర చేపట్టి, వాటి పరిష్కారానికి కృషి చేసిన నాయకుడిగా వైఎస్సార్ చరిత్రలో నిలిచిపోయారని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ప్రజాసేవకు అంకితభావంతో పనిచేయడం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ అభిమానులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ 77వ జయంతి సందర్భంగా రోగులకు పాలు, పండ్లు పంపిణీ



**టేకులపల్లి, జూలై 8 (తెలంగాణ వాణి):** దివంగత ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి సందర్భంగా టేకులపల్లి మండలంలోని సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైఎస్సార్ అభిమానులు రోగులకు పాలు, పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. వైద్యులు, ఆసుపత్రి సిబ్బందితో కలిసి నిర్వహించిన ఈ సేవా కార్యక్రమంలో వైఎస్సార్‌కు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ అభిమానులు మాట్లాడుతూ, పేదల సంక్షేమం కోసం జీవితాంతం కృషి చేసిన వైఎస్సార్ ఆశయాలకు అనుగుణంగా రోగులకు చేయూత అందించడం ఆయనకు అందించే నిజమైన నివాళి అని అన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ సేవా కార్యక్రమంలో వైఎస్సార్ అభిమానులు భూక్య బాలాజీ,నర్సింగ్ లక్ష్మయ్య,అంతోటి రాకేష్,అజయ్‌లతో పాటు సులానగర్ పీహెచ్సీ డాక్టర్ కంచర్ల వెంకటేష్,పబ్లిక్ హెల్త్ నర్సాఫీసర్ చంద్రకళ,ల్యాబ్ టెక్నీషియన్ రమేష్,సూపర్వైజర్లు విజయ,కౌసల్య,నర్సింగ్ ఆఫీసర్లు సుస్మిత,అనసూర్య, విజయ,మరియు బోడ రమేష్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# దూలపురం జలపాతంలో ఘోర ప్రమాదం

## ఈతకు వెళ్ళి యువకుడు మృతి



**ములుగు, (తెలంగాణ వాణి):** ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని చీకుపల్లి అటవీ ప్రాంతంలో గల దూలపురం (లొద్ది) జలపాతంలో బుధవారం ఒక ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. జలపాతాన్ని సందర్శించేందుకు వచ్చిన ఓ యువకుడు నీటిలో మునిగి మృతి చెందాడు. మృతుడు సిద్దిపేట పట్టణానికి చెందిన యాద వైభవ్ (22)గా గుర్తించారు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సిద్దిపేట నుంచి యాద వైభవ్ తన స్నేహితులతో కలిసి ప్రకృతి అందాలను వీక్షించేందుకు, దూలపురం జలపాత సందర్శనకు వచ్చాడు. ఈ క్రమంలో జలపాతంలో ఈత కొట్టేందుకు నీటిలోకి దిగగా, లోతు ఎక్కువగా ఉండటంతో ఊపిరాడక నీటిలో మునిగిపోయాడు. గమనించిన స్నేహితులు కాపాడే ప్రయత్నం చేసినప్పటికీ ఫలితం లేకపోయింది. సమాచారం అందుకున్న వాజేడు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని, స్థానికుల సహాయంతో మృతదేహాన్ని వెలికితీశారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

**లొద్ది జలపాతంలో నిషేధం ఉన్నా..! నిర్లక్ష్యం ఎవరిది..?ప్రాణాలు తీస్తున్న నిర్లక్ష్యం.. పెడచెవిన పెడుతున్న పర్యాటకులు**

ప్రకృతి రమణీయతకు నిలయమైన దూలపురం (లొద్ది) జలపాతం ప్రమాదాలకు నిలయంగా మారుతోంది. వర్షాకాలం ప్రారంభం కావడంతో జలపాతాలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. ప్రమాద తీవ్రతను దృష్ట్యా అటవీశాఖ, పోలీస్ యంత్రాంగం ఈ జలపాతంలోకి దిగడాన్ని పూర్తిగా నిషేధించినట్లు బోర్డులు ఏర్పాటు చేసినప్పటికీ, క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ కరువైందనే విమర్శలు వినిపిస్తున్నాయి. నిషేధాజ్ఞలు ఉన్నప్పటికీ పర్యాటకులు యథేచ్ఛగా లోపలికి ఎలా వెళ్తున్నారనేది ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. అటవీశాఖ చెక్‌పోస్టుల వద్ద సరైన తనిఖీలు లేకపోవడం, జలపాతం వద్ద భద్రతా సిబ్బందిని లేదా గైడ్‌లను నియమించకపోవడం వల్లే పర్యాటకులు ఇష్టారాజ్యంగా నీటిలోకి దిగుతూ ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. మరోవైపు పర్యాటకులు కూడా అధికారుల హెచ్చరికలను బేఖాతరు చేస్తూ, సెల్ఫీల పిచ్చితో, అతి ఉత్సాహంతో ప్రమాదకరమైన లోయలు, మడుగుల్లోకి దిగుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, దూలపురం జలపాతం వద్ద శాశ్వత ప్రాతిపదికన భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేసి,గట్టి నిఘా ఉంచాలని,ఇలాంటి అకాల మరణాలు సంభవించకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

# విద్యార్థులు సేవా భావం కలిగి ఉండాలి

## విశ్రాంత ఉద్యోగి బేదంశెట్టి శ్రీనివాస్ (బాబా)

## మహదేవపురం ఉన్నత పాఠశాల చిన్నారులకు నోట్ బుక్స్, పెన్నులు వితరణ చేసిన శ్రీనివాస్



**మధిర జులై :08 (తెలంగాణ వాణి)** తాను చివరగా పనిచేసి రిటైర్ అయిన మహాదేవపురం ఉన్నత పాఠ శాల చిన్నారులకు నోట్ బుక్స్, పెన్నులు, మిఠాయిలు బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాదు సమాధానం, గ్రామ సర్పం చ్ వాసిరెడ్డి నాగేశ్వరరావుల చేతుల మీదుగా విశ్రాంత ఉద్యోగి బేదంశెట్టి శ్రీనివాస్(బాబా) ఉచితంగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల హెచ్ఎం సాధు సమాధానం మాట్లాడుతూ పదవీ విరమణ పొంది తన స్వగ్రామం ఐనటువంటి ఒంగోలు వెళ్లినప్పటికీ మహదేవపురం చిన్నారులపై ఉన్న అభిమానంతో వారికి కావలసిన నోట్ బుక్స్ పెన్నులు అందించడం గొప్పవిషయంగా పేర్కొన్నారు. అనంతరం దాత బేదంశెట్టి శ్రీనివాస్ పాఠశాల విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ స్వామి వివేకానంద స్ఫూర్తితో యువతరం అంతా సేవాభావాన్ని కలిగి ఉండాలని, స్వార్థాన్ని వీడి మదర్ థెరిస్సా, అబ్దుల్ కలాం ల వంటి మహానుభావుల అడుగుజాడల్లో నడుస్తూ సేవా భావంతో ముందుకు సాగాలని కోరారు. అంతే కాక విద్య నేర్పిన గురువులను, పెద్దలను గౌరవిస్తూ వారి బాటలో నడుస్తూ తల్లిదండ్రులకు పాఠశాల ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బేధంశెట్టి శ్రీనివాస్ కుమారులు బేధంశెట్టి సాయికృష్ణ, వినీత్ లతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా మహానేత వైఎస్సార్ 77వ జయంతి వేడుకలు



**చర్ల, జూలై 8(తెలంగాణ వాణి):** మాజీ ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి సందర్భంగా చర్ల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళుల కార్యక్రమం నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీ విజయ్ నాయుడు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, డాక్టర్ వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ నల్లపు దుర్గాప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీ చీమలమర్రి మురళి, జిల్లా జనరల్ సెక్రటరీ శ్రీ సోడి చలపతి, ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీ బుచ్చిబాబు, జిల్లా ఎస్సీ సెల్ సెక్రటరీ శ్రీ కారంపూడి సాల్మన్ రాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ప్రజాసేవకు ప్రతీకగా నిలిచారని పేర్కొన్నారు. అనంతరం టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నల్లపు దుర్గాప్రసాద్ మాట్లాడుతూ, వైఎస్సార్ చూపిన ప్రజాసేవా మార్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరంతరం ముందుకు సాగాలని, ప్రజా సంక్షేమమే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కుంజ నాగేశ్వరావు, మడకం పద్మ, కట్ట అమ్మాజీ, సర్పంచ్ జోగా లక్ష్మి, మాజీ సర్పంచ్ సరేం రాధ, మాజీ ఉపసర్పంచ్ శివ, ఉపసర్పంచ్ కాపుల కృష్ణ, తాండవ రాయుడు, మనోహర్, బిక్షపతి, గంగరాజు, సోషల్ మీడియా ఇన్‌చార్జ్ రూంజా రాజు, రజిని, మేడ బత్తిన వాసు, గుండ్ల రంజిత్, పరవా శంకర్, కౌశిక్, వంశీ, రమేష్, రామారావు, గుడపాటి రంజిత్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మారుమూల గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు

## 46 మందికి వైద్య సేవలు



**చర్ల, జూలై 8 (తెలంగాణ వాణి)** మలేరియా ప్రభావిత మారుమూల గ్రామాలైన రాళ్లపురం, ఉయ్యాలమడు గ్రామాల్లో బుధవారం చర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరాలు నిర్వహించారు. మెడికల్ ఆఫీసర్ డా. హారిక నేతృత్వంలో నిర్వహించిన ఈ శిబిరాల్లో గ్రామస్తులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు పంపిణీ చేశారు. మొత్తం 46 మంది వైద్య సేవలు పొందారు. ఈ సందర్భంగా డా. హారిక మాట్లాడుతూ, వర్షాకాలంలో మలేరియా, డెంగీ, చికున్ గున్యా వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, తాగునీటిని తప్పనిసరిగా మరిగించి చల్లార్చిన తర్వాత మాత్రమే వినియోగించాలని తెలిపారు. ఆహార పదార్థాలను ఎల్లప్పుడూ మూతపెట్టి ఉంచాలని, వేడి వేడి ఆహారాన్ని తీసుకోవడం ద్వారా అనేక అంటువ్యాధులను నివారించవచ్చని చెప్పారు. చిన్నారుల్లో అలర్జీ సమస్యలు ఎక్కువగా కనిపిస్తున్నందున రోజుకు రెండు పూటలా స్నానం చేయించాలని, స్నానానికి కూడా మరిగించి చల్లార్చిన నీటినే ఉపయోగించాలని సూచించారు. వాగులు, చెరువుల్లో కొత్తగా చేరిన నీటిలో బ్యాక్టీరియా ఉండే అవకాశం ఉన్నందున పిల్లలను అక్కడ స్నానం చేయించవద్దని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ఈ ఆరోగ్య శిబిరంలో హెల్త్ సూపర్వైజర్ రాంప్రసాద్, హెల్త్ ప్రొవైడర్ తులసి, హెల్త్ అసిస్టెంట్లు ధర్మారావు, స్వరూప, ఆశ కార్యకర్తలు భద్రమ్మ, రంగమ్మ పాల్గొని సేవలు అందించారు.

తెలంగాణ వాణి
RNI NO.APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలుగు దినపత్రిక The Voice of Telangana
గురువారం ၊ 9 ၊ జూలై ၊ 2026

# పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

**- నూతన రవాణా శాఖ కార్యాలయాన్ని ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్**



**నాగర్‌కర్నూల్, జూలై 8 (తెలంగాణ వాణి)**

నాగర్‌కర్నూల్ జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యే రాజేశ్వర్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. కొల్లాపూర్ చౌరస్తా సమీపంలోని ఇందిరా మహిళా శక్తి భవనంలో రూ.50 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన జిల్లా రవాణా శాఖ (డీటీఓ) కార్యాలయాన్ని మంత్రి ప్రారంభించి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం కార్యాలయంలోని వివిధ విభాగాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. డ్రైవింగ్ లైసెన్సులు, వాహన రిజిస్ట్రేషన్లు, పర్మిట్ల జారీని సకాలంలో పూర్తి చేయాలని, ప్రైవేట్ బస్సుల తనిఖీలు, రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ సేవల వికేంద్రీకరణలో భాగంగా ఆధునిక సౌకర్యాలతో ఏర్పాటు చేసిన ఈ కార్యాలయం ద్వారా రవాణా శాఖ సేవలు మరింత సులభంగా ప్రజలకు అందుబాటులోకి వస్తాయని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, రవాణా శాఖసిబ్బంది,ప్రజలు పాల్గొన్నారు.

# కాజీపేటవిజయవాడ మూడో రైల్వే లైన్ భూసేకరణ పూర్తయింది

**కేంద్ర సెక్రటరీ వీడియో కాన్ఫరెన్స్‌లో వెల్లడించిన కలెక్టర్ దివాకర టీఎస్**







**ఖమ్మం, జూలై 8 (తెలంగాణ వాణి)**

కేంద్ర కేబినెట్ సెక్రటేరియట్ సెక్రటరీ (కోఆర్డినేషన్) మనోజ్ గోవిల్ బుధవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణలో చేపట్టిన నీటి పారుదల, రైల్వే ప్రాజెక్టుల పురోగతితో పాటు కాజీపేటవిజయవాడ మూడో రైల్వే లైన్ (విద్యుదీకరణతో సహా) ప్రాజెక్టుకు సంబంధించిన పెండింగ్ భూసేకరణ అంశాలను సమీక్షించారు. సమావేశంలో కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో ఈ ప్రాజెక్టు కోసం పెండింగ్‌లో ఉన్న 0.786 హెక్టార్ల భూసేకరణను 2026 మే నెలలో పూర్తిచేసి సమస్యను పరిష్కరించినట్లు తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ఎస్డీసీ సదానందం, సంబంధిత శాఖల అధికారులు, కలెక్టరేట్ భూసేకరణ విభాగ అధికారులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ ప్రజాసేవ చిరస్మరణీయం కొత్వాల శ్రీనివాసరావు



**పాల్వంచ, జూలై 8 (తెలంగాణ వాణి):**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి సందర్భంగా పాల్వంచలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షుడు కొత్వాల శ్రీనివాసరావు మాట్లాడుతూ, ప్రజలనే తన కుటుంబంగా భావించి పాలన సాగించిన మహోన్నత నాయకుడు వైఎస్సార్ అని కొనియాడారు. రైతులు, పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ఉచిత విద్యుత్, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ వంటి పలు సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజల మన్ననలు పొందారని అన్నారు. వైఎస్సార్ ఆశయాలను ప్రతి కాంగ్రెస్ కార్యకర్త స్ఫూర్తిగా తీసుకుని ప్రజాసేవలో ముందుండాలని, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు కాల్వ భాస్కర్‌రావు, నూకల సరిత, కాంగ్రెస్ నాయకులు జాలె జానకిరెడ్డి, మహిపతి రామలింగం, జమ్ముల సీతారామరెడ్డి, సాదం రామకృష్ణారావు, చింతా నాగరాజు, గంగిరెడ్డి భువనసుందర్‌రెడ్డి, ఏ.డి.ఈ. వెంకటేశ్వరరావు, కాపర్తి వెంకటాచారి, దారా చిరంజీవి, ఉండేటి శాంతివర్ధన్, కొమ్రరాజు విజయ్, శనగా రామచందర్, కటుకూరి శేఖర్, షేక్ గద్దర్ భాషా, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

# వాటర్ పైప్‌లైన్‌కు అనుమతి ఇవ్వాలని దళిత రైతు విజ్ఞప్తి



**కల్లూరు, జూలై 8 (తెలంగాణ వాణి):**

గోకవరం గ్రామానికి చెందిన దళిత రైతు తుమ్మల జయరాజు తన వ్యవసాయ భూమికి సాగునీరు అందించేందుకు ఎన్ఎస్‌వీ సాగర్ కాలువ నుంచి పైప్‌లైన్ ఏర్పాటు చేసుకునే క్రమంలో కొందరు అడ్డుకుని తనపై దాడి చేశారని ఆరోపించారు. ఈ ఘటనపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తన మూడు ఎకరాల భూమిలో ఆయిల్ పామ్ సాగు కోసం పైప్‌లైన్ ఏర్పాటుకు సంబంధిత అధికారులు అనుమతి ఇచ్చి న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# సమస్యలకు నిలయంగా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి

**డాక్టర్ల కొరత, మందుల కొరతతో రోగులు ఇబ్బందులు**

**పరిస్థితులపై సర్వే నిర్వహించిన సీపీఎం బృందం**





**కొత్తగూడెం, జూలై 8 (తెలంగాణ వాణి):**

జిల్లా కేంద్ర ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సమస్యలకు నిలయంగా మారిందని సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు ఆరోపించారు. బుధవారం సీపీఎం బృందం ఆసుపత్రిలో నిర్వహించిన సర్వేలో పలు లోపాలు వెలుగులోకి వచ్చినట్లు తెలిపారు. ఆయన మాట్లాడుతూ, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో గుండె, కిడ్నీ, నరాల సంబంధిత వైద్య నిపుణుల కొరత తీవ్రంగా ఉందన్నారు. దీంతో రోగులు ఖమ్మం, హైదరాబాద్ వంటి ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. మూడు నెలలుగా సిరంజీల సరఫరా లేకపోవడంతో రోగులు బయట కొనుగోలు చేయాల్సి వస్తోందని, రక్త పరీక్షలు కూడా సక్రమంగా నిర్వహించలేని పరిస్థితి నెలకొందని తెలిపారు. 173 వైద్యుల పోస్టులకు గాను కేవలం 40 మంది మాత్రమే పనిచేస్తుండగా, వారిలో 15 మంది తాత్కాలిక వైద్యులేనని పేర్కొన్నారు. అలాగే ఐదు అంబులెన్సులు అవసరమైన చోట కేవలం రెండు మాత్రమే అందుబాటులో ఉన్నాయని, ల్యాబ్ టెక్నీషియన్ల కొరత వల్ల రక్త పరీక్షలు, సీటీ స్కానింగ్ వంటి సేవలు సక్రమంగా అందడం లేదన్నారు. చర్మ వ్యాధులు, నేత్ర వైద్య విభాగాలకు తగిన గదులు లేకపోవడం, స్ట్రెచర్లు తక్కువగా ఉండటం, తాగునీరు, డ్రైనేజీ సమస్యలు కూడా రోగులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని తెలిపారు. మెడికల్ కళాశాలకు అనుబంధంగా నిర్మిస్తున్న కొత్త ఆసుపత్రి భవన పనులను వేగవంతం చేసి త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని, ఖాళీ పోస్టులను భర్తీ చేసి అవసరమైన మందులు, వైద్య పరికరాలు, మౌలిక సదుపాయాలు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సీపీఎం డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ లిక్కి బాలరాజు జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్ కార్యదర్శివర్గ సభ్యులు నందిపాటి రమేష్ టౌన్ కమిటీ సభ్యురాలు అన్నవరపు ఇందిరా నాయకులు బాలకృష్ణ రాములు రఘు, నాగమణిరేణుకసలీంతదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఏరియా వర్క్‌షాప్ సమస్యలను పరిష్కరించాలి

**జీఎంకు ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ వినతి**

**మ్యాన్‌పవర్, ప్లేడేలు పెంచాలని డిమాండ్**

**కొత్తగూడెం సింగరేణి, జూలై 8 (తెలంగాణ వాణి)**



సింగరేణి కొత్తగూడెం ఏరియా పరిధిలోని ఏరియా వర్క్‌షాప్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ కోరారు. ఈ మేరకు బుధవారం జీఎం కార్యాలయంలో ఏరియా జనరల్ మేనేజర్ శాలేం రాజును కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2021 నార్మ్స్ ప్రకారం ఏరియా వర్క్‌షాప్‌కు కేవలం 25 ప్లేడేలు మాత్రమే కేటాయిస్తున్నారని తెలిపారు. ఎలక్ట్రికల్ సెక్షన్ పరిధిలో కొత్తగూడెం నుంచి సత్తుపల్లి ఏరియా వరకు, రామవరం నుంచి గౌతంపూర్ వరకు కాలనీలు, డిపార్ట్‌మెంట్ల మెయింటెనెన్స్‌కు సరిపడా మ్యాన్‌పవర్ లేదన్నారు. పనిభారం ఎక్కువగా ఉన్నా తక్కువ మంది ఉద్యోగులతో ప్లేడేలు ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పంపు సెక్షన్, మెషీన్ సెక్షన్‌లలో ఎమర్జెన్సీ పంపులు, మెటీరియల్ మెయింటెనెన్స్‌కు కేవలం 5 ప్లేడేలు మాత్రమే ఇస్తున్నారని పేర్కొన్నారు. ఎలక్ట్రికల్ ఇండోర్ మోటార్ వర్క్స్, ఫ్యాబ్రికేషన్ పనుల కోసం వికెసిఎం, పీ.వీ.కే-5 ఇంక్లైన్, ఆర్.సి.హెచ్.పి, సివిల్, సత్తుపల్లి జేవీఆర్ఓసీపీ, కిష్టారం ఓపెన్ కాస్ట్, సత్తుపల్లి సీఎస్పీ నుంచి వచ్చే పరికరాల రిపేర్లకు ప్లేడేలు కేటాయించడం లేదన్నారు. సత్తుపల్లి సీఎస్పీ నుంచి 12 గేర్‌హెడ్లు, ఫ్లూయిడ్ కప్లింగ్‌లు, బంకర్లు, క్రషర్లకు సంబంధించిన పనులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. గతంలో వర్క్‌షాప్‌లో 300 నుంచి 400 మంది ఉద్యోగులు పనిచేయగా, ప్రస్తుతం 108 మంది మాత్రమే ఉన్నారని, అందులో 20 నుంచి 30 మంది హెల్త్ ఇష్యూలు, రిటైర్‌మెంట్‌కు దగ్గరగా ఉన్నారని వివరించారు. మ్యాన్‌పవర్ తక్కువగా, పనులు ఎక్కువగా ఉండటంతో ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఇతర ఏరియా వర్క్‌షాప్‌లలో అవసరానికి తగిన ప్లేడేలు ఇస్తుండగా, కొత్తగూడెం ఏరియాలో మాత్రం 2021 నార్మ్స్ పేరుతో పరిమితం చేస్తున్నారని ఆరోపించారు. కావున ఏరియా వర్క్‌షాప్‌కు అవసరమైన మేరకు మ్యాన్‌పవర్, ప్లేడేలు పెంచాలని కోరారు. ఈ సమస్యల పై సానుకూలంగా స్పందించిన జీఎం శాలేం రాజు త్వరలో పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

# సింగరేణికోల్ ఇండియా విజిలెన్స్ అధికారుల పరస్పర అవగాహన సదస్సు

**కొత్తగూడెం, జూలై 8 (తెలంగాణ వాణి):**

సింగరేణి సంస్థ విజిలెన్స్ విభాగం, కోల్ ఇండియా లిమిటెడ్ విజిలెన్స్ విభాగాల పనితీరుపై పరస్పర అవగాహన పెంపొందించేందుకు బుధవారం సింగరేణి ప్రధాన కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సింగరేణి చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి. వెంకన్న జాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కోల్ ఇండియా చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బ్రజేష్ కుమార్ త్రిపాఠి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బి. వెంకన్న జాదవ్ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సింగరేణి సంస్థ ఆవిర్భావం, ఉపరితల, భూగర్భ గనుల నిర్వహణ, బొగ్గు ఉత్పత్తి, రవాణా, టర్నోవర్, సంస్థ వృద్ధి, థర్మల్, సోలార్ రంగాల్లో విస్తరణతో పాటు విజిలెన్స్ విభాగం నిర్వహిస్తున్న విధులు, విధానాలను వివరించారు. అనంతరం కోల్ ఇండియా చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బ్రజేష్ కుమార్ త్రిపాఠి కోల్ ఇండియాలో అమలవుతున్న విజిలెన్స్ విధానాలను సింగరేణి అధికారులకు వివరించారు. సింగరేణిలో అమలవుతున్న కొన్ని ఉత్తమ విధానాలను ప్రశంసిస్తూ, వాటిని కోల్ ఇండియాలో



కూడా అమలు చేసే అంశాన్ని పరిశీలిస్తామని తెలిపారు. అలాగే కోల్ ఇండియా అనుబంధ సంస్థల్లో అమలవుతున్న సమర్థవంతమైన విధానాలను సింగరేణిలో అమలు చేస్తే మరింత మెరుగైన ఫలితాలు సాధించవచ్చని సూచించారు. కార్యక్రమంలో కోల్ ఇండియా జీఎం (విజిలెన్స్) ఎన్.ఆర్. శ్రీవాస్తవ, జీఎం & టీఎస్ టు సీవీఓ అవినాష్ మదన్వాడ్, సింగరేణి విజిలెన్స్ హెచ్ఓడీ ఎస్.వి. మురళీధర్ రాజు, విజిలెన్స్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జనరల్ అసిస్టెంట్‌లకు లాభం చేకూర్చిన సిఐటియు పోరాట ఫలితం

**సింగరేణి కాలనీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మంద నరసింహారావు**



**కొత్తగూడెం సింగరేణి, జూలై 8 (తెలంగాణ వాణి)**

కంపెనీ అవసరాలు రీత్యా అండర్ గ్రౌండ్‌లో పనిచేసే కార్మికులు సర్ఫేస్‌కు వెళ్తే బేసిక్, కేటగిరీ తగ్గించే సర్క్యులర్ ను సవాల్ చేస్తూ రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన జడ్జిమెంట్ కార్మికులకు ఫలితం చేకూరిందని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మంద నరసింహా రావు పేర్కొన్నారు. బుధవారం సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని పివికే గనిలో మొదటి షిఫ్ట్ లో బ్రాంచి కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన పిట్ సమావేశంలో ఆయన మాట్లాడారు. అండర్ గ్రౌండ్





కార్మికులు సర్ఫేస్ కు వెళ్తే బేసిక్, కేటగిరీ తగ్గించి, లక్షల రూపాయల నుండి రెండు కార్మికుల జీతం నుండి యాజమాన్యం రికవరీ చేసిందని తెలి పారు. 2009 సంవత్సరం లో వచ్చిన సర్క్యులర్ ఆధారంగా కార్మికులకు నష్టం కలిగించే దానిని నాలుగు సంవత్సరాల క్రితం భూపాలపల్లి, జేవిఆర్ ఓసి 23 మంది కార్మికులతో సిఐటియు ఆధ్వర్యంలో పిటిషన్ వేయించడం ద్వారా తెలం గాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం కార్మికులకు అనుకూలంగా బేసిక్ తగ్గించడం, కేటగిరీ తగ్గించడం సరియైనది కాదని తుది తీర్పు ఇచ్చిందన్నారు. ఇది సిఐటియు పోరాట ఫలితమే కార్మి కులకు న్యాయం జరిగిందని, యాజమాన్యం రికవరీ చేసిన వారికి అరియర్స్ రూపంలో చెల్లించాలని ఇచ్చిన ఆర్డర్ లో పేర్కొన్నట్లు తెలిపారు. ఇది సిఐటియు పోరాట విజయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు వై. వెంకటేశ్వరరావు, కొత్తపల్లి రమేష్ బాబు, కూరపాటి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# బూతు లెవెల్ ఏజెంట్లతో ఎస్ఆర్ ప్రక్రియ వేగవంతం

**మాజీ కౌన్సిలర్, బిఆర్ఎస్ నాయకులు బండారి రుక్మందర్**



**కొత్తగూడెం, జూలై 8 (తెలంగాణ వాణి)**

ఓటు మన హక్కు అని దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని రుక్మందర్ బండారి పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, కొత్తగూడెం ఇంచార్జ్ వనమా వెంకటేశ్వరావు ఆదేశాల మేరకు 156, 158 డివిజన్లలో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బండారి మాట్లాడుతూ నిరక్షరాస్యులకు ఎస్.ఆర్ ఫారం ఎలా నింపాలో బూతు లెవెల్ ఏజెంట్లు స్వయంగా వివరించి ఫారాలను పూరించినట్లు తెలిపారు. బూతు లెవెల్ అధికారులు బి.ఎల్.ఓలు ఓటర్ల నుంచి ఎన్యూమరేషన్ ఫారాలను సేకరించి వాటి డిజిటైజేషన్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని కోరారు. ఎస్.ఆర్ ఓటర్ల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని, ఇంకా ఎన్యూమరేషన్ ఫారాలు అందని ఓటర్లకు బి.ఎల్.ఓలు ఇంటింటికి తిరిగి సంపూర్ణంగా అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బి.ఎల్.ఓలు జ్యోతి, సుజాత, బి.ఎల్.ఏలు పంది రాజు, తిరుపతి, ప్రవీణ్, బీఆర్ఎస్ నాయకులు ఏమునూరి శివ, ఖలీల్ ఫఠాన్, సత్యనారాయణ, వేణు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి బీఎంఎస్ ఘన విజయం

**తాడిచర్ల బొగ్గు బ్లాక్‌ను సింగరేణికి కేటాయించిన కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞత**

**బీఎంఎస్ ఆధ్వర్యంలో ఘనంగా పాలాభిషేకం**



**కొత్తగూడెం సింగరేణి, జూలై 8 (తెలంగాణ వాణి)**

తాడిచర్ల బొగ్గు బ్లాక్‌ను సింగరేణికి కేటాయించి కేంద్ర ప్రభుత్వ చారిత్రాత్మక నిర్ణయాన్ని స్వాగతిస్తూ బిఎంఎస్, ఏబికేఎంఎస్ అనుబంధ సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ ఆధ్వర్యంలో బుధవారం సింగరేణి హెడ్ ఆఫీస్ ప్రధాన ద్వారం వద్ద ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర బొగ్గు అండ్ గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి చిత్రపటాలకు ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు. సంఘం కార్పొరేట్ ఉపాధ్యక్షులు రామ్ సింగ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాన్ని సింగరేణి అధికారుల సంఘం కార్పొరేట్ ఏరియా అధ్యక్షులు, జనరల్ మేనేజర్ (ఎడ్యుకేషన్) వెంకటాచారి ప్రారంభించారు. బిఎంఎస్ అనుబంధ ఏబీకేఎంఎస్ జాతీయ కార్యదర్శి పి. మాధవ నాయక్. సింగరేణి బీఎంఎస్ యూనియన్ నాయకులు, కార్యకర్తలు, బీజేపీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఇతర బీజేపీ నాయకులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని హర్షిస్తూ ఆనందోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పి. మాధవ నాయక్, జిల్లా బిజెపి అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, బీఎంఎస్ గత రెండేళ్లుగా తాడిచర్ల బొగ్గు బ్లాక్‌ను సింగరేణికి కేటాయించాలని కేంద్ర బొగ్గుఅండ్ గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి కి పలుమార్లు వినతి పత్రాలు సమర్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జీవీ కృష్ణారెడ్డి, టి.ఎస్. పవన్ కుమార్, మొగిలి పాక రవి, ఉదయ్ భాస్కర్, నరేష్ హరీష్, జగన్మోహన్, సంగం చందర్, మారేపల్లి శ్రీనివాస్, బాలకృష్ణ, ఠాగూర్ నిర్మల, ఇనుపనూరి నాగేశ్వర రావు, రాకేష్ బీజేపీ వివిధ జిల్లా నాయకులు, బీఎంఎస్ నాయకులు, కార్యకర్తలు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 13న జరిగే చలో ఐటీడీఏ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

**వలస ఆదివాసీలు పోడు భూముల సమస్యపై ఆందోళన కార్యక్రమం**

**విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు**





**కొత్తగూడెం (తెలంగాణ వాణి)**

ఏజెన్సీ ప్రాంతంలో వలస ఆదివాసీలు పోడు భూముల సమస్యపై ఈనెల 13వ తేదీన ఆందోళన కార్యక్రమం చేపట్టనున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. బుధవారం మంచి కంటి భవన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత ప్రభుత్వం పోడు భూములకు పట్టాలు ఇచ్చినప్పటికీ పూర్తిస్థాయిలో పట్టాలు ఇవ్వకపోవడం వలన నేటికీ ఆ సమస్య వ్యవసాయ సీజన్లో ముందుకు వస్తోందని తెలిపారు. జిల్లాలో ఇప్పటికీ ముప్పై రెండువేల మందికి సుమారు లక్ష యాభైవేల ఎకరాలకు పోడు పట్టాలు పెండింగ్లో ఉన్నాయని వారు తెలిపారు. చంద్రుగొండలో ఫారెస్ట్ రేంజర్ హత్య తర్వాత సర్వే నిలిపివేశారని అప్పటి నుండి సర్వే కొనసాగించక కొత్తగా పట్టాలు ఇవ్వకపోవడం వలన పోడు సాగు దారులు తీవ్రమైనఇబ్బందులకిగురవుతున్నారని తెలిపారు. రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అన్నవరపుసత్యనారాయణ,లిక్కిబాలరాజు పాల్గొన్నారు.

## తుమ్మల చిత్రపటానికి పాలాభిషేకం

**సాగర్ ఆయకట్టుకు సీతారామ ప్రాజెక్టు నీటి విడుదలపై హర్షం**



కల్లూరు, జూలై 8 (తెలంగాణ వాణి)

సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను వైరా రిజర్వాయర్‌కు తరలించే ప్రక్రియ ప్రారంభమైన సందర్భంగా కల్లూరులో కాంగ్రెస్ నాయకులు, తుమ్మల అభిమానులు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సీతారామ ప్రాజెక్టు మోటార్లను ప్రారంభించి సాగర్ ఆయకట్టుకు నీరు అందించేలా చర్యలు తీసుకున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలిపారు. రైతులకు సాగునీరు అందించడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పోటు అర్జున్‌రావు, టౌన్ అధ్యక్షుడు ఉస్మాన్, చిత్తలూరి నరేష్, పసుమర్తి చంద్రరావు, భాగం నీరజా చౌదరి, శ్రీనివాసరావు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, తుమ్మల అభిమానులు పాల్గొన్నారు.

## సంకల్పం ఉంటే సాధ్యమే.. 12 గంటల్లో రహదారికి కొత్త రూపు

**రహదారి అభివృద్ధికి స్వయంగా రంగంలోకి దిగిన సర్పంచ్ లావుడ్య పూర్ణ**







లక్ష్మీదేవిపల్లి, జూలై 8 (తెలంగాణ వాణి)

గ్రామాభివృద్ధిపై నిబద్ధతను చాటుతూ రేగళ్ల పెద్దతండా గ్రామ సర్పంచ్ లావుడ్య పూర్ణ సుమారు 12 గంటల పాటు క్షేత్రస్థాయిలో శ్రమించి ప్రధాన రహదారికి కొత్త రూపు తీసుకొచ్చారు. పెద్దతండా నుంచి మునీయా తండా వెళ్లే ఆర్‌అండ్‌బీ ప్రధాన రహదారికి ఇరువైపులా ముళ్లపొదలు, పిచ్చిమొక్కలు విస్తరించి దాదాపు మూడు కిలోమీటర్ల మేర రహదారి ఇరుకుగా మారడంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను గుర్తించిన సర్పంచ్ లావుడ్య పూర్ణ స్వయంగా పనులను పర్యవేక్షిస్తూ ఉదయం నుంచి సాయంత్రం వరకు జేసీబీ, డోజర్ల సహాయంతో రహదారి ఇరువైపులా ఉన్న ముళ్లపొదలు, పొదలను పూర్తిగా తొలగింపజేశారు. దీంతో రహదారి విశాలంగా మారి డబుల్ రోడ్డును తలపించేలా రూపుదిద్దుకుంది. రహదారి పూర్తిగా శుభ్రం కావడంతో వాహనదారులు, పాదచారులు, గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గ్రామాభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తున్న సర్పంచ్ లావుడ్య పూర్ణను స్థానికులు అభినందిస్తూ, ఇలాంటి సేవలు కొనసాగాలని ఆకాంక్షించారు.

# నేటి రైతు మేళాకు సర్వం సిద్ధం

**రైతులకు విజ్ఞాన వేదికగా రైతు మేళాస్టాళ్లలో**

**ఆధునిక సాగు పద్ధతుల ప్రదర్శన**

**రైతుల కోసం ఒకే వేదికపై సాంకేతికత**

**ప్రభుత్వ పథకాలు**

**రైతు మేళా ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్ దివాకర**

**టీఎస్ముఖ్యమంత్రి పర్యటనకు**

**యంత్రాంగం అప్రమత్తం**





ఖమ్మం, జూలై 8 (తెలంగాణ వాణి)

చింతకాని మండలం జగన్నాథపురం (మత్కెపల్లి క్రాస్ రోడ్) వద్ద నేడు నిర్వహించే రైతు మేళా కు సర్వం సిద్ధం చేశామని, స్టాళ్లతో అధునిక వ్యవసాయ పద్ధతుల ప్రదర్శనలను రైతులు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పిలుపునిచ్చారు. రేపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనే రైతు ఆశీర్వాద సభకు సంబంధించిన ఏర్పాట్లు తుది దశకు చేరాయన్నారు. కార్యక్రమాల విజయవంతమైన నిర్వహణ కోసం జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లను పూర్తిచేస్తోందని జిల్లా కలెక్టర్ తెలిపారు. బుధవారం అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డితో కలిసి కార్యక్రమ ప్రాంగణాన్ని సందర్శించిన కలెక్టర్, రైతు మేళా స్టాళ్లు, ప్రధాన వేదిక, భోజనశాలలు, పార్కింగ్ ప్రదేశాలు, ప్రజల రాకపోకల మార్గాలు, తాగునీటి సదుపాయాలు, పారిశుధ్య ఏర్పాట్లు, వైద్య శిబిరాలు, విద్యుత్, సమాచార కేంద్రాలు తదితర ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రతి అంశం సమయానికి పూర్తయ్యేలా సంబంధిత శాఖల అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమ ప్రాంగణంలోని స్టాళ్లు, ప్రధాన వేదిక, భోజనశాలలు, పార్కింగ్ స్థలాలు, ప్రజల రాకపోకల మార్గాలు, పారిశుధ్య ఏర్పాట్లు, తాగునీటి వసతులు తదితర అంశాలను పరిశీలించి అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ, రైతులకు విజ్ఞానం, సాంకేతికత, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ఒకే వేదికపై పరిచయం చేయాలనే లక్ష్యంతో రైతు మేళాను నిర్వహిస్తున్నామని తెలిపారు. వ్యవసాయం, ఉద్యానవనం, పశుసంవర్ధక, మత్స్యశాఖ, పాల ఉత్పత్తి, సేంద్రీయ వ్యవసాయం, వ్యవసాయ యాంత్రీకరణ, ఆధునిక సాగు విధానాలు, విలువ ఆధారిత ఉత్పత్తులు, ప్రభుత్వ పథకాలపై వివిధ శాఖల ఆధ్వర్యంలో ప్రత్యేక స్టాళ్లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. రైతులు కేవలం ప్రదర్శనలు మాత్రమే కాకుండా ఆధునిక వ్యవసాయ యంత్రాల పనితీరును ప్రత్యక్షంగా చూసే అవకాశం కల్పిస్తున్నామని, అధిక దిగుబడులు అందించే సాగు పద్ధతులు, నీటి పొదుపు సాంకేతికత, పంటల వైవిధ్యీకరణ, విలువ ఆధారిత వ్యవసాయంపై ప్రత్యేక ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు, నిపుణులు రైతులతో ప్రత్యక్షంగా మమేకమై వారి సందేహాలను నివృత్తి చేసేలా అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాతో పాటు పరిసర రైతులు, ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో రైతు మేళాకు హాజరై కొత్త సాంకేతికత, ప్రభుత్వ పథకాలు, మార్కెటింగ్ అవకాశాలపై అవగాహన పెంపొందించుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. రైతుల ఆదాయం పెంచే ఆధునిక వ్యవసాయ విధానాలను తెలుసుకునేందుకు ఈ మేళా చక్కని అవకాశమని చెప్పారు. రైతు మేళాకు వచ్చే ప్రతి ఒక్కరికీ ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, మరుగుదొడ్లు, భోజన వసతులు, వైద్య శిబిరాలు, సహాయ కేంద్రాలు, విశాలమైన పార్కింగ్ సదుపాయాలు, ట్రాఫిక్ నియంత్రణ, నిరంతర విద్యుత్ సరఫరా వంటి అన్ని ఏర్పాట్లు సమగ్రంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. మహిళా రైతులు, వృద్ధులు, దివ్యాంగులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని సూచించారు. జూలై 10న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనే రైతు ఆశీర్వాద సభకు లక్షలాదిగా రైతులు, ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున భద్రతా ఏర్పాట్లను అత్యంత పకడ్బందీగా చేపట్టాలని పోలీసు శాఖ అధికారులకు సూచించారు. ట్రాఫిక్, పార్కింగ్ ప్రాంతాలు, అత్యవసర సేవలు, వైద్య బృందాలు, అగ్నిమాపక ఏర్పాట్లు, కమాండ్ కంట్రోల్ వ్యవస్థలు సమర్థవంతంగా పనిచేసేలా అన్ని శాఖలు సమన్వయంతో వ్యవహరించాలని ఆదేశించారు. అనంతరం ముఖ్యమంత్రి సభకు వచ్చే వాహనాల కోసం ఏర్పాటు చేసిన పార్కింగ్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్, ట్రాఫిక్ రూట్ మ్యాప్‌లను విస్తృతంగా ప్రచారం చేసి ప్రజలకు ముందస్తు సమాచారం అందించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమానికి హాజరయ్యే రైతులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి ఏర్పాటును నాణ్యతతో, సమయానికి పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట రెవెన్యూ, పోలీసు, వ్యవసాయ, పశుసంవర్ధక, ఉద్యానవన, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్, విద్యుత్, వైద్య ఆరోగ్య, మిషన్ భగీరథ, ఇంజినీరింగ్ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పెనాల్టీలను రద్దు చేయాలి

**ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ కార్మికుల నిరసన**

కొత్తగూడెం సింగరేణి, జూలై 8 (తెలంగాణ వాణి)

దేశవ్యాపిత సార్వత్రిక సమ్మెలో భాగంగా ఫిబ్రవరి 12వ తేదీన సింగరేణిలో జరిగిన సమ్మెలో వేలాదిమంది కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొని నిర్వహించిన ఈ క్రమంలో యాజమాన్యం విధించిన పెనాల్టీలను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కాంట్రాక్ట్ కార్మికులు నిరసన తెలియజేశారు. బుధవారం నిర్వహించిన సమ్మెలో పాల్గొన్నందువల్ల సింగరేణి యాజమాన్యం వేలాది రూపాయలను పెనాల్టీలను విధించిందని, చట్టబద్ధంగా సమ్మె జరిగిన నేపథ్యంలో వేసిన పెనాల్టీలను తక్షణమే రద్దు పరచాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ కార్మికులు నిరసన తెలియజేశారు. కొత్తగూడెం కార్పొరేట్ పరిధిలోని సివిల్ కార్యాలయం వద్ద కాంట్రాక్టు కార్మికుల సమ్మె సందర్భంగా విధించిన పెనాల్టీలను తక్షణమే రద్దు చేయాలని, ఎటువంటి పెనాల్టీ లేకుండా నోవర్క్ నోపే సర్క్యులర్ ను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐటియుసి అనుబంధ సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ కార్మికులు నినాదాలు చేసి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా యూనియన్ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కే డబ్ల్యూ కిష్టాఫర్ లు మాట్లాడుతూ గత అనేక సంవత్సరాలుగా సింగరేణిలో చట్టబద్ధంగా జరిగిన సమ్మెలు చేసిన సమయంలో ఎటువంటి పెనాల్టీలను విధించలేదని తెలిపారు. ప్రస్తుతం కార్మికుల హక్కులను హరించి వేయడానికి, పోరాటాలను నీరుగారిచే ఉద్దేశంతోనే అనేక రిప్రజెంటేషన్లు చేసినప్పటికీ నో వర్క్ నోపే సర్క్యులర్ ను విడుదల చేయకుండా యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. తక్షణమే ఎటువంటి పెనాల్టీలను విధించకుండా సర్కులర్ ను విడుదల చేయాలని, లేని యెడల ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సింగరేణి ప్రధాన కార్యాలయం ముందు ఆందోళన చేయవలసి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కే నరసింహ, వినోద, అనసూర్య, లక్ష్మి, శాంత, వెంకన్న, శంకర్, శ్రీను, వాసవి తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ విభాగం పాల్వంచ టౌన్ అధ్యక్షుడిగా గోలి సదాశివ

పాల్వంచ, జూలై 8 (తెలంగాణ వాణి)



పాల్వంచ టౌన్ ఎస్సీ సెల్ విభాగం మండల అధ్యక్షుడిగా గోలి సదశివను నియమించినట్లు జిల్లా చైర్మన్ గద్దల రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన ఎస్సీ సెల్ విభాగం పట్టణ అధ్యక్షుడు గోలి సదాశివ మాట్లాడుతూ పార్టీ కోసం కార్యకర్తల కోసం నిరంతరం పార్టీ అభివృద్ధి కోసం పార్టీ నియమ నిబంధనలు పాటిస్తూ పార్టీ అభివృద్ధికి తోడ్పడుతూ ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ద్వారా వచ్చే లబ్ధి అందజేస్తానని కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న విధి విధానాలను ప్రజలకు వివరిస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని ఎల్లప్పుడూ జిల్లా రాష్ట్ర నాయకత్వంలో పనిచేస్తూ మంచి పేరు తెస్తానని నా ప్రజలకు ఏ సమస్య వచ్చినా ముందుండి నాయకులకు వివరించి సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేస్తానని, ఈ పదవి కేటాయించిన రాష్ట్ర మంత్రులుకు, టి పి సి సి చైర్మన్ లకు, జిల్లా అధ్యక్షులుకు జిల్లా నాయకులకు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ పార్టీకి సేవ చేస్తానని నాకీ పదవి కేటాయించినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు.

## మహమ్మద్ గౌస్ మొయినుద్దీన్ ఆధ్వర్యంలో వైఎస్ జయంతి వేడుకలు







కొత్తగూడెం, జూలై (తెలంగాణ వాణి)

దివంగత మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర రెడ్డి జయంతి వేడుకలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి గౌస్ మొయినొద్దీన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా గౌస్ మొయినుద్దీన్ మాట్లాడుతూ స్వర్గీయ వై.ఎస్. రాజశేఖర రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 2004 నుంచి 2009 వరకు ముఖ్యమంత్రిగా ప్రజలకు విశేష సేవలందించారని గుర్తు చేశారు. రైతు సంక్షేమం కోసం చేపట్టిన పథకాలు, ఆరోగ్యశ్రీ, వ్యవసాయానికి ఉచిత విద్యుత్, 108 అంబులెన్స్ సేవలు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాల ద్వారా వైఎస్సార్ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగించిన గొప్ప నాయకుడిగా వైఎస్సార్‌ను దేశవ్యాప్తంగా గుర్తింపు పొందానన్నారు. అలాగే ఆయన ఆశయాలను కాంగ్రెస్ పార్టీ ముందుకు తీసుకెళ్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ఏలూరి కోటేశ్వరరావు, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు అల్లాడి నరసింహారావు, సోషల్ మీడియా పార్లమెంట్ ఇంచార్జ్, స్టేట్ సెక్రెటరీ వీరాపురం రామ్ లక్ష్మణ్, రాష్ట్ర ఎస్సీ డిపార్ట్మెంట్ వైస్ చైర్మన్ గద్దం రాజశేఖర్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు అజ్మీర సురేష్ నాయక్, మాజీ కౌన్సిలర్ ఎంఏ రజాక్, మాదా శ్రీరాములు, మాజీ ఎంపీటీసీ ఆరిఫ్ ఖాన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఏవీ కోటిరెడ్డి, గుంటి రామచందర్, కొలిపాక సత్యనారాయణ, రౌతు నిరంజన్, గొడ్డలి యాదగిరి, దుర్గారాశి సమ్మయ్య, గాండ్ల సురేష్, నరసింహారావు, చుంచుపల్లి మండల నాయకులు పెగడ బిక్షపతి, ఆదరి కొమరయ్య, యువజన నాయకులు నయీమ్ పాల్గొన్నారు.